**శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష తెలుపు చామంతి పూలతో పుష్పార్చన**



2 లో


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ఉమ్మడి వరంగల్**

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 1 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 17




- గత ప్రభుత్వం చేయలేని పని మేం చేసి చూపించాం
- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- జిల్లా కేంద్రంలో లాంచనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ



## సన్న బియ్యం పంపిణీ

# చరిత్రలో నిలిచిపోతుంది

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 31 మేజర్ న్యూస్: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందనిరాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా సన్న బియ్యంతో భోజనం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద మిగతా 2లో..



ముస్లీంల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

వరంగల్, మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లీంల అభ్యున్నతికి వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన రంజాన్ వేడుకలల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. మట్టేవాడ, ఎల్బీనగర్, ఖిలా వరంగల్ ఈద్గాల్లో ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి నేడు పండుగ జరుపుకుంటున్న ముస్లీం సోదర, సోదరీ మనులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో..

# ఎన్‌కౌంటర్‌లో నేల కొరిగిన...

# మావోయిస్టు అగ్ర నేత రేణుక మృతి

**చతీస్‌గఢ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేస్తున్న రేణుకగా గుర్తింపు**

**రేణుక స్వస్థలం కడి వెండి గ్రామం... కన్నీరు పెట్టిన కడివెండి**



దేవరుప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య):మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది. చత్తీస్గఢ్ లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన భారీ ఎదురు కాల్పుల్లో కడవెండి గ్రామం జనగామ జిల్లా ఉమ్మడి వరంగల్ కు చెందిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ మీట్ ఇంచార్జ్ మిగతా 2లో..





**శ్రీ భద్రకాళి అమ్మవారికి లక్ష తెలుపు చామంతి పూలతో పుష్పార్చన**



హనుమకొండ, మార్చి 31, మేజర్ న్యూస్, శ్రీ భద్రకాళి అ మ్మవారికి సోమవారం లక్ష తెలుపు చామంతి పూలతో పుష్పార్చన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. చరిత్ర ప్రసిద్దిగాంచిన వరంగల్ మహా నగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానములో శ్రీ విశ్వావసు నామ సంవత్సరయుగాది నుండి శ్రీభద్రకాళి వసంత నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. వసంత నవ రాత్ర మహోత్సవాల లో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం అమ్మ వారికి సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించి అమ్మ వారికి లక్ష తెలుపు చామంతి పూల తో లక్ష పుష్పార్చన అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పార్నంది నర్సింహమూర్తి, వెంకటనాగరాజు శర్మలతో పాటు వేద విద్యార్థులు అమ్మ వారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె. శేషు భారతి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లీంల అభ్యున్నతికి , వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రిగా ఈద్గా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం సంతోషాన్నిచ్చిం దని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాల తో వర్థిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాను ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.





# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోతుంది



మొదటి పేజీ తరువాయి..

కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాల్లో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఏ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను మంత్రి వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు



ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూసన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ రాములు, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## వెంకటాపురం మండలంలో రంజాన్ పండుగ వేడుకలు



వెంకటాపురం నూగూరు మార్చి 31 సూర్య మెజర్ న్యూస్: నెల రోజుల రంజాన్ ఉపవాసాలు సోమవారం ముగియడంతో వెంకటాపురం మండలంలో ముస్లింలు 'రంజాన్' పండగను ఘనంగా చేసుకున్నారు. పలు చోట్ల నాయకులు హాజరై ప్రార్థనలు చేశారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మసీదుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## ఎన్‌కౌంటర్ లో నేల కొరిగిన.. మావోయిస్టు అగ్ర నేత రేణుక మృతి

మొదటి పేజీ తరువాయి..



మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతి మరణించారు. దంతేవాడ – బీజాపూర్ బార్డర్లో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే నిఘా వర్గాల సమాచారంతో జవాన్లు దండకారణ్యంలో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9:00 గంటల సమయంలో చత్తీస్గఢ్ రాష్ట్రం దంతేవాడ – బీజాపూర్ బోర్డర్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. దంతేవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య సోమవారం భీకరు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు మహిళా అగ్రనేత రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మరణించినట్లు దంతేవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారికంగా ప్రకటించారు. రేణుక తలపై రూ.25 లక్షల రివార్డ్ ఉన్నట్లు చెప్పారు. కాల్పులు అనంతరం ఆటోమేటిక్ ఐ.ఎన్.ఎస్.ఏ.ఎస్ రైఫిల్ తో పాటు మందు గుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. కాగా చతీస్గడ్ లో ఈ ఏడాది ఇప్పటి వరకు 135 మంది మావోయిస్టు లు మృతిచెందగా గతేడాది 219 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్ కగార్ ఇంకా కొనసాగుతూనే ఉంది.




## అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు



తాడ్వాయి మర్చి 31మేజర్ న్యూస్ సూర్య: మేడారంలోని ఆదివాసీ ఆరాధ్య దైవలైనటువంటి సమ్మక్క,సారలమ్మ,పగిడిద్దరాజు,గోవిందరాజు వన దేవతలను సోమవారంనిజామాబాద్ ఇంచార్జి సూపరిండెంట్ అఫ్ పోలీస్ కూన ఆనంద రావు,హైదరాబాద్ సెక్రెటీయేట్ లో విధులు నిర్వర్తిస్తున్న కామాండెంట్ పుట్ట దేవి దాస్ దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారులు డోలు సన్నాయి ,వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ,సీరె, సారె పూలు పండ్లు గాజులు సమర్పించారు. అనంతరం వారిని పూజారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి బంగారం అందించారు.ఈ కార్యక్రమం లో నాయకపోడ్ రాష్ట్ర నాయకులు కూన శివరాం,నాయకపోడ్ తాడ్వాయి మండల అధ్యక్షులు గుండ్ల రాజు,నాయకపోడ్ తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చల్లా



గీసుగొండ మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య)17వ డివిజన్ ఆదర్శనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి పూలబోకే అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనార్టీ సోదరులకు స్వీట్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ పవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో రంజాన్ ఒకటి.ఆధ్యాత్మిక పునరుద్ధరణ,హృదయ శుద్ధితో పాటు ఆ అల్లా కృపను పొందే పవిత్రమైన పండుగగా బావిస్తారు.ఆ అల్లా కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### ఆలింగనాలతో శుభాకాంక్షలు

### గీసుగొండలో పలు ఈద్గాలలో ముస్లింల ప్రార్థనలు

గీసుగొండ మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య): 30 రోజుల పాటు కఠిన ఉపవాసాలు ఆచరించిన ముస్లింలు ఆదివారం ఆకాశంలో నెలవంక దర్శనం ఇవ్వడంతో సోమవారం ఉపవాసాలను వీడారు.మండల కేంద్రంలోని మజీద్ ఈ ఆక్సా లో ముస్లింలు రంజన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కీర్తినగర్,జాన్ పాకతో పాటు పలు ఈద్గాలలో రంజాన్ పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.కొత్త దుస్తులు ధరించి మసీదులు,ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక నమాజ్ నిర్వహించారు.మత పెద్దలు ఖురాన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు ముస్లింలను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.రంజాన్ స్పెషల్ షీర్కుర్మాను ముస్లింలు బంధుమిత్రులకు పంపిణీ చేశారు.వేడుకల్లో భాగంగా ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఏ.మహేం



దర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### పన్ను చెల్లింపు కేంద్రాలలో క్షేత్ర స్థాయి సందర్శన

హనుమకొండ, మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: పన్ను వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం నగర పరిధి లోని సుబేదారి నక్కలగుట్ట ప్రాంతాలలో గల మీ సేవా కేంద్రాలను మేయర్ ఆకస్మికం గా సందర్శించి కొనసాగుతున్న పన్ను వసూళ్లను పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ





పన్నులు చెల్లించ దానికి వచ్చే వారికి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పన్ను చెల్లింపు దారులు 7:23 PM, 3/31/2025 Warangal Purshotham Surya: పన్ను పై 90 శాతం వడ్డీ రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని మార్చి 31 సోమవారం పన్ను చెల్లింపు లకు చివరి రోజు అని అన్నారు. అన్ని సామాజిక ఆర్థిక చెల్లింపు ప్లాట్ ఫాం ల ద్వారా పన్నులు చెల్లించే అవకాశం ఉందని వాటి ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు.అనంతరం పన్నులు స్వీకరించే తీరును మేయర్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,డిప్యూటీ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జయంతులే మన పండుగలు

### ఏప్రిల్ నెలలో జన్మించిన మహనీయుల జయంతులను ఘనంగా జరుపుకోవాలి

### వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ - నమిండ్ల చిన్న స్వామి

గీసుగొండ మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య): ఏప్రిల్ నెల అంటే గుర్తుకు వచ్చేది మహనీయుల జయంతులని వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ నమిండ్ల చిన్నస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో చాలా మంది మహనీయల జయంతులు ఉన్నాయని వారందరిని మనం గౌరవిస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.భారతదేశము మొట్టమొదటి ఉప ప్రధాని గొప్ప పరిపాలన దాక్షుడు అగ్రవర్ణాల ఆగడాలను ధిక్కరించిన భారత అధికార స్వరం నిమ్మ జాతుల వర్గాలకు అభ్యున్నతికి అహర్నిశలు పోరాటం చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఏప్రిల్ 5 న జన్మించారని తెలిపారు. భారతదేశంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమాలు చేపట్టి భారతదేశానికి బౌద్ధమే మార్గమని నమ్మి ఆచరించిన మొట్టమొదటి జ్ఞాన అశోక చక్రవర్తి ఏప్రిల్ 9 న జన్మించారని పేర్కొన్నారు.అక్షరం కొందరిది కాదు అందరిదీ



కావాలని ఆకాంక్షించిన, ఆచరించిన భారతదేశ సామాజిక తొలి విప్లవకారుడు మహాత్మ జ్యోతి రావు పూలే జన్మించిన నెల ఏప్రిల్ 11 అని, భారత దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి,ప్రపంచ జ్ఞాన సూర్యుడు,పనికిరాని మూఢనమ్మకాలను నడ్డి విరిచి ప్రతి ఒక్కరికి ఒక సీటు అని ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించిన రోజు ఏప్రిల్ 14 అని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో పెట్రేగిపోతున్న భూస్వామ్య వ్యవస్థను రూపుమాపడానికి పురుడుబోసిన అడవి బిడ్డ కొమరం భీమ్ జన్మించిన నెల ఏప్రిల్ 22 అని, ఇంతమంది మహనీయులు జన్మించిన ఇంత గొప్ప మహత్తరమైన నెలను అందరం ప్రతి జిల్లా,మండల,గ్రామ గ్రామాన పండుగ జరుపుకొని ఆ దేవుళ్ళ విగ్రహాలకు పూలమాలలో నివాళులు అర్పించి స్మరించుకోవాలని కోరారు.


## రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తుకు

# చివరి తేదీ ఏప్రిల్ 14



వరంగల్, మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగించి నందున జిల్లాలోని నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం అమలులో భాగంగా వరంగల్ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 11,414 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకు గాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు. రాజీవ్ యువవికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. మున్సిపల్ డాక్టర్ల ద్వారా టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్




తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల,మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు.రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి ఎంపీడీవోల ద్వారా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ ద్వారా ఆఫ్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరము సంబంధిత అధికారులతో సమీక్షించి ఏప్రిల్ 3న జిల్లా పరిధి డిస్టిక్ లెవెల్ కన్సల్టెన్సీ కమిటీ ద్వారా బ్యాంకర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ఈ సదస్సుకు సంబంధిత కుల సంఘాలు మరియు దరఖాస్తుదారులను ఆహ్వానించి అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయాలని ఎల్ డి ఎం హవేలీ రాజును ఆదేశించారు.ఈ పథకం అమలుకు జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, ఓబీసీ ,ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి దరఖాస్తుల వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, ప్రజలకు రాజీవ్ యువ వికాస్ పథకము విధివిధానాలను తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2 నుండు జూన్ 9 వరకు సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం కాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని, ఇదివరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తుల కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతో పాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా నుండి జిల్లాఅదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రాం రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి భాగ్యలక్ష్మిసంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

---

## లింగాల నరసింహ రెడ్డి కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



రఘునాథపల్లి మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య:-మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల నరసింహ రెడ్డి ఇటీవల మరణించడంతో ఇబ్రహీంపూర్ లోని వారి నివాసం లో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్నీ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పెళ్లి లింగాజీ, నిడిగొండ పి ఏ సీస్ ఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, యువజన అధ్యక్షుడు క్రాంతి కుమార్, గాదె మహేందర్ రెడ్డి,గొరిగే రవి, గొట్టం భాస్కర్ రెడ్డి, పేర్నే రవి, మైనార్టీ నాయకుడు ఎండి షబ్బీర్ మియా స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


---

## అర్హులైన వారందరి నుండి రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు స్వీకరిస్తాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్ మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, ఉన్నతాధికారులు తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి. మంత్రి శ్రీధర్ బాబు లు కలిసి జిల్లా కలెక్టర్ లతో రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సుదీర్ఘంగా చర్చించారు.జనగామ జిల్లా నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులు తో కలిసి పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు స్వీకరణపై సమీక్ష అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడు తూ... యువత స్వయం ఉపాధికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు కూడా దరఖాస్తును డౌన్లోడ్ చేసుకోవాలని,పూర్తి చేసి ఇవ్వాలని, అలాగే దరఖాస్తు చేయని వారు ఆన్లైన్ లోని దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి ఇవ్వాలని లబ్దిదారులకు సూచించాలన్నారు. లబ్దిదారులు పూర్తి చేసిన దరఖాస్తులను మున్సిపాలిటీలోను, మండల కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రాలలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. హెల్ప్ లైన్ డెస్క్ లు ఏర్పాటు చేసి లబ్దిదారులకు అవగాహన పరచాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి సమాచారం అందేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో బిసి సంక్షేమాధికారి రవీందర్, ఎస్సి సంక్షేమాధికారి విక్రమ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి ప్రేమ కళ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.



# ఈద్గా వద్ద ప్రార్ధనలు నిర్వహించిన కలెక్టర్

## కలెక్టర్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా, డిసిపి అధికారులు ప్రజాప్రతినిధులు



జనగామ అర్బన్, మార్చి 31 ,మేజర్ న్యూస్ సూర్య: రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రం లోని గీత నగర్ లోని ఖబరస్థాన్ వద్ద ఈద్గా ప్రార్థన మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, డి.సి.పి. రాజమహేంద్రనాయక్, ఏ.సి.పి. నితిన్ చేతన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, టి.ఎం.జి.ఓ.అధ్యక్షులు ఖాజా పాషా, జిల్లా కలెక్టర్ కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.







# రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

### పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం

### ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని






డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేసిన కలెక్టర్





నర్సంపేట ,మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నర్సంపేటలోని ద్వారకా పేటలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల (బాలికలు) ను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్శనలో పదవతరగతి విద్యార్థుల తో ఇట్రాక్ట్ అయ్యారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి పాస్ అవ్వాలని సూచించారు. పదవతరగతి పాస్ అయ్యాక విద్యార్థు లు ఏ కోర్సు తీసుకుంటారు అనే దానిపైన విద్యార్థులతో సంభాషించారు.10వ తరగతి అనేది విద్యార్థిని విద్యార్థినులకు బంగారు భవిష్యత్ కి టర్నింగ్ పాయింట్ అని అన్నారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్,కిచెన్ ను అస్తవ్యస్తంగా అపరి శుభ్రంగా ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం శుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ఎమ్మార్వో రాజేష్ తదితరులు వారి వెంట తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా చూడాలి



## రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతీక

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య) : రంజాన్ వేడుకలు మతసామరస్యానికి ప్రతిగాని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పవిత్రమైన రంజాన్ పర్వదిన సందర్భంగా, తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాలకుర్తి నియోజకవర్గ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మత సౌహార్దాన్ని ప్రదర్శిస్తూ, అందరితో ఆధ్యాత్మికంగా కలిసిపోయారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,రంజాన్ అనేది త్యాగానికి, ఉపవాసానికి, దయా కరుణలకు ప్రతీక అని, ఈ పవిత్రమైన నెలలో మనం ఒకరికొకరం సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. మత, కుల, భాష భేదాలు లేకుండా మనం అన్నదమ్ముల్లాగా అందరూ శాంతిగా, ఆనందంగా ఉండే సమాజం మన లక్ష్యంగా ముస్లిం సోదరులు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములై ఉండటం గర్వకారణం అన్నారు. రంజాన్ పండుగ మీ జీవితాల్లో శాంతి, ఆనందం, అభివృద్ధిని తీసుకురావాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు.అనంతరం ముస్లిం పెద్దలను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేసిన వారు గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ వారి అభివృద్ధి అవసరాలపై చర్చించారు.



### వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 31 మేజర్ న్యూస్: రాజీవ్ యువ వికాసం పథకం లూ ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణపై హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధికి ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణానికి నూరు శాతం, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం, లక్ష నుంచి 2 లక్షల వరకు 80 శాతం, 2 లక్షల నుంచి 4 లక్షల వరకు 70 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా అందిస్తారని అన్నారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ పరిధిలోని వారైతే మున్సిపల్ కార్యాలయంలో, గ్రామీణ ప్రాంతాలకు చెందున వారు ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి




అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్డీఓ నరేష్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ, ఎస్సి సంక్షేమ అధికారి సునీత, ఎస్టీ నోడల్ అధికారి జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునే విధంగా మండల, మున్సిపల్ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. పథక సమాచారాన్ని మండల, మున్సిపల్ కార్యాలయంలో ఫ్లెక్సీలు ఏర్పాటు ద్వారా ప్రదర్శిస్తామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి వచ్చిన ప్రతి దరఖాస్తుల వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తామని, నోడల్ అధికారిగా డిఆర్డీఓ ను నియమించామని తెలిపారు.



# హలో బీసీ..చలో ఢిల్లీ



## భారీగా తరలిన వెళ్లిన వరంగల్ బీసీ సంఘం నేతలు

కాజీపేట మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య): రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంలో బీసీ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షనీయమని, ఆ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన చేపట్టడంతో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో 200 మంది బీసీ నేతలు ప్రత్యేక రైలులో ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమనికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ జెండ ఊపి బీసీ సంఘం నేతలను కార్యోన్ముకుల్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలపై తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల కులాలను లెక్కించమంటే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీలపై వ్యతిరేకత ప్రదర్శిస్తుందని, కుక్కలను, నక్కలను, పిల్లులను లెక్కించే బిజెపి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. బీసీలపై బిజెపికి ఏమాత్రం ప్రేమ ఉన్న జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పంపించిన విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, దూలం సిద్దయ్య, గుండగని వేణు, డేగల శ్రీనివాస్, జంపాల చంద్ర శేఖర్, వేముల మహేందర్, అరెగంటి నాగరాజు, కాసాగోని అశోక్, బంక సరళ, ప్రమోద, తెల్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లపై బూటకపు ఎన్‌కౌంటర్లు నిలిపివేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య




తొర్రూర్ మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య) :ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల ఐలయ్య అన్నారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలంటూ హైదరాబాదులో ఏప్రిల్ 8న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం అమ్మపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూచత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో . భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నా ను జయప్రదం చేయాలని కోరారు. జెల్ జంగిల్ జమీన్ హమారా హాయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మరణకాండను బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ హమీషాల, అప్రజాస్వామిక విధానాలను, అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని ఆయన కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ, ప్రశ్నించే హక్కును కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, భారత రాజ్యాంగాన్ని, మార్చాలని కుట్రతో, ఇలాంటి దమన కాండ కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాలకు విరుద్ధంగా పనిచేస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారని,ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ హతమారుస్తున్నారని ఆయన తెలిపారు. ఆదివాసీల హక్కు అయినా రాజ్యాంగం లోని 5 షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అటవీ సంపదను దోచుకుంటున్నాయని , ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కార్పొరేట్ ఏజెంట్లుగా మారిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోంశాఖ మినిస్టర్ హమీషాల, అప్రజా స్వామిక విధానాలను, వ్యతిరేకిస్తూ ప్రజలు విద్యార్థులు మేధావులు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారు. పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో దొనికె ఎల్లయ్య సోమయ్య నాగమ్మ సోమక్క దర్గయ్య ఏసోబు. లక్ష్మి నారాయణ ఉప్పలమ్మ మంగమ్మ ఉపేంద్ర కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గంలోని జె డబ్ల్యూ ఎం సి 17వ డివిజన్ ఆదర్శనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి పూలబొకే అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనార్టీ సోదరులకు స్వీట్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూపవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణు లకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో రంజాన్ ఒకటి. ఆధ్యాత్మిక పునరుద్ధరణ,హృదయ శుద్ధితో పాటు ఆ అల్లా కృపను పొందే పవిత్రమైన పండుగగా బావిస్తారు.ఆ అల్లా కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అల్లా దయతో పరకాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ

పరకాల, మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: అల్లా దయతో పరకాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ అన్నారు. పరకాల శాసనస భ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రంజాన్ పండుగను పురస్కరిం చుకొని పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దలను, మత గురువులను కలిసి,ముస్లిం సోదర సోదరీమణులందరికీ పరకాల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోదా రామకృష్ణ మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగలో ఒకటి రంజాన్ అని కొనియాడుతూ చెడు భావాలని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ పండుగని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలు పంచుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ముస్లింలకు పెద్దపేట వేస్తుందని అన్నారు. అల్లా దయతో మన రాష్ట్ర, పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ పండుగ మానవాళికిచ్చే గొప్ప సందేశమని తెలిపారు. అనంతరం పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచగిరి జయమ్మ, ఎండి రంజాన్ ఆలీ, ఒంటేరు రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, మడికొండ శ్రీను, బొమ్మ కంటి చంద్రమౌళి, ఒంటేరు శ్రావణ్, మడికొండ సంపత్, అల్లం రఘునారాయణ, పబ్బ శ్రీనివాస్, బొచ్చు అనంత్,ఎండి సాబిర్, కోడపాక ఐలయ్య, ఎండి హాజీ, బొచ్చు దశకోటి, బొచ్చు సంపత్, ఒంటేరు వరుణ్, పోచనాపల్లి నాగరాజు, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, ఒంటేరు సదానందం తదితరులు పాల్గొన్నారు.







# సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం

### సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నర్సంపేట, మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లానర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు.నియోజకవర్గంలో 2,59,148 మంది





ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ పథకాన్ని ప్రారంభించడం వలన కేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస పథకానికి

# దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31,మేజర్ న్యూస్ (సూర్య): రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు లో నీ సమావేశం మందిరం నుండి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా



అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి,మైనార్టీ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు,ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశి రామ్ నాయక్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, పరిశ్రమల శాఖ జిఎం శ్రీమన్నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







## ఎల్ఆర్ఎస్ ద్వారా ఇప్పటివరకు

# రూ. 94 కోట్ల ఆదాయం

### మేయర్ గుండు సుధారాణి

### 14 వేల పాట్ల క్రమబద్దీకరణ

### పట్టణ ప్రణాళిక అధికారులను అభినందించిన మేయర్

వరంగల్ టౌన్, మార్చి 31 ,మేజర్ న్యూస్ సూర్య: 25 శాతం రిబేట్ తో ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ స్కిం ద్వారా సమారు 14 వేల పాట్ల ను క్రమబద్దీకరించడం వల్ల ఇప్పటివరకు బల్దియా దాదాపు రూ 94 కోట్ల ఆదాయం సేకరించిందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నివృత్తి కౌంటర్ ను నగర మేయర్ గుండు సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించిఎల్ ఆర్ఎస్ కు సంబంధించి ప్రజల సందేహాలను పరిష్కరిస్తున్న తీరును పరిశీలించి, నేరుగా ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పట్టణ ప్రణాళికా అధికారులు సిబ్బంది సమష్టిగా సెలవు రోజుల్లోనూ విధులు నిర్వహించి కృషి చేసి ఈ లక్ష్యాన్ని సాధించడం పట్ల మేయర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సోమవారం 25 శాతం రిబేట్ తో అనధికార ప్లాట్ల క్రమబద్దీకరణకు సోమవారం చివరి రోజు అయినందున రంజాన్ పండుగ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా పది కౌంటర్లను నిర్వహిస్తూ ప్రజల సందేహాలు నివృత్తి చేయడం వల్ల 94 కొట్ల రూపాయలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



టేకుమట్ల మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓరుగంటి సధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్ ల మాతృమూర్తి ఓరుగంటి భూలోకమ్మ ఇటీవల మరణించగా, రామకృష్ణాపూర్( టి )



గ్రామానికి చెందిన మోకిడి పూల, మోకిడి సంధ్యారాణి, మొండయ్య, సాద నరసింహా రాములు, నిమ్మల మొండయ్య ల కుటుంబ సభ్యులను కలిసి మృతుల మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, పరామర్శించి ప్రగాఢ సానుభూతిలికి మనోధైర్యం కల్పించారు. మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం, చిట్యాల ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ బందెల స్నేహలత నరేష్,సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, కుందనపల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు, కుందనపల్లి మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి. తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డుల పై ఫోటో ప్రధానమంత్రి ఫోటో తప్పనిసరిగా ఉండాలి

### బిజెపి మండల నాయకులు తోట రమేష్



నెల్లికుదురుమార్చి 31 మేజర్ న్యూస్(సూర్య) తెల్ల రేషన్ కార్డులపైప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రాన్ని ముద్రించాలనిభారతీయ జనతా పార్టీ మండల నాయకులుతోట రమేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రకారం లబ్ధిదారుడైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందివ్వాలనికేంద్ర ప్రభుత్వం ఒక కిలో సన్నబియానికి 40 రూపాయల చొప్పున చెల్లిస్తోం దనిరాష్ట్ర ప్రభుత్వం కేవలం10రూపాయలు చెల్లించికేంద్ర ప్రభుత్వాన్ని అను గదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెల్ల రేషన్ కార్డులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్నిముద్రించా లనిభారతీయ జనతాపార్టీ మండల పక్షానప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎవరి కృషి ఫలించే ?

- ఎవరికి వారు గొప్పలు చెప్పుకుంటున్న లీడర్లు
- ప్రణవ్ బాబు కృషి ఫలించింది అంటున్న కాంగ్రెస్ నేతలు
- సాగునీటి పై అసెంబ్లీ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడితేనే సాగు నీరు వస్తుంది అంటున్న బిఆర్ఎస్ లీడర్లు
- సోషల్ మీడియాలో తెగ ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్, బిఆర్ఎస్
- ఎవరిని పిచ్చోళ్లను చేస్తుంద్రు అంటున్న బీజేపీ లీడర్లు



కమలాపూర్ మార్చ్ 31 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంగా రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. పంటకు సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు అనేక మార్లు మండలానికి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కు రైతులు మొర పెట్టుకున్నారు. మండలంలోని చెక్ డ్యాం లలో నీరు నిల్వ లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజుల క్రితం మండలానికి వచ్చిన ప్రణవ్ బాబు ను శనిగరం,గోపాల్ పూర్,నేరెళ్ల,వంగపల్లి గ్రామాల రైతులు కలిసి ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేయించాలని కోరారు. దీంతో వెంటనే ప్రణవ్ బాబు స్పందించి శనిగరం చెక్ డ్యాం వద్దకు వెళ్లి పరిశీలించి నీటి విడుదల కోసం సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడారు. కొద్ది రోజులు వేచి చూసిన నీరు రాకపోవడంతో మర్రిపెల్లి గూడెం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని రైతులు కలిసి ఎస్సారెస్పీ సాగు నీటి విడుదల కోసం అసెంబ్లీ లో ప్రస్తావించాలని, నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని తెలపడంతో స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా రైతుల పక్షాన నిలబడి అసెంబ్లీ లో కొట్లడుతాను అన్నట్టుగానే రైతుల పక్షాన నిలబడి అసెంబ్లీ లో సాగు నీరు అందించాలని మాట్లాడారు. కొద్ది రోజుల నుండి ఎస్సారెస్పీ నుండి సాగు నీరు రావడంతో పంట ఎక్కడ చేజారిపోతుందో అని కన్నీరు పెడుతున్న రైతుల ముఖాల్లో చిరునవ్వులు చిందాయి. ఎస్సారెస్పీ ద్వారా కమలాపూర్ మండల రైతులకు వస్తున్న సాగు నీటి పై కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నడుమ సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే నడుస్తుంది. మేము అంటే మేము అన్నట్టుగా సాగుతుంది. సాగు నీరు కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫిబ్రవరి నెలలో అనేక సార్లు ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని మార్చ్ 11,12 వ తేది న జరిగిన అసెంబ్లీ సమావేశంలో రైతులకు సాగు నీరు అందించడం కోసం ప్రస్తావించడానికి మైక్ ఇవ్వలేదని నియోజకవర్గానికి వచ్చి ప్రతి మండలంలో పర్యటిస్తూ ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వాన్ని నిలదిసినందుకే మార్చ్ 20 వ తేది తరువాత అసెంబ్లీ లో మాట్లాడటానికి అవకాశం ఇచ్చారని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ లో కౌశిక్ రెడ్డి సాగు నీరు పై ప్రభుత్వాన్ని నిలదీయడంతో నే ప్రభుత్వం దిగి వచ్చి 25 వ తేది నుండి ఎస్సారెస్పీ కెనాల్ నుండి సాగు నీరు విడుదల చేశారని అంటున్నారు. అటు కాంగ్రెస్ శ్రేణులు ఏమాత్రం తగ్గడం లేదు ప్రణవ్ బాబు మండలంలో పర్యటిస్తూ రైతుల సమస్యలు తెలుసుకుంటూ మంత్రులతో,అధికారులతో మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీరు విడుదల కోసం కృషి చేశారని అంటున్నారు. రైతులను మభ్యపెడుతూ ఒకరి పై ఒకరు విమర్శలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని రైతుల గురుంచి ఆలోచించే ఒకైక పార్టీ బీజేపీ పార్టీ అంటూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతాంగం సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని అంటున్నారు. మండలానికి ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు తీసుకురావడంలో ఎవరి కృషి ఫలించిందో అర్థం కాక రైతులు తల పట్టుకుంటున్నారు. ఇంకా కొద్ది రోజులు నీళ్లు వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# యువత క్రీడ రంగంలో రాణించాలి

### లక్ష్మీపురం గ్రామ యువకులకు క్రికెట్ కిట్టు అందజేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య

### క్రీడాకారులకు స్పోరట్స్ టిషెట్స్ అందజేసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి

గోవిందరావుపేట, మార్చి 31 (మేజర్ న్యూస్ సూర్య) : యువకులు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య సూచించారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో యువకులకు సోమవారం క్రికెట్ కిట్టు అందజేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ సూచన మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సూర్య సాయంతో క్రికెట్ కిట్టు, మండల యూత్ కాంగ్రెస్






అధ్యక్షులు చింత క్రాంతి సాయంతో స్పోరట్స్ టీషెట్స్ కొట్టించి క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతు యువకులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యపడుతుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపు ఓటములును సమానంగా తీసుకోవాలని, గెలిచిన వారు మరింతగా రాణించడానికి, ఓడిన వారు గెలుపుకోసం కృషిచేయాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతం, గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు క్రీడాకారులకు అండగా నిలవాలని, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తమా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

## పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు

వెంకటాపూర్(రామప్ప) మార్చి 31మెజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగ ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కులాలకు మతాలకు అతీతంగా పలువురు ముస్లిం సోదరులకు, పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ సమీపంలో మదీనా





మజీద్ లక్ష్మీదేవి పేటలో రంజాన్ పండుగ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరితో కలిసి తెలంగాణ స్టేట్ మైనార్టీ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ సర్వర్ అహ్మద్ తదితర ముస్లింలు అలా బలైలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎస్సై సతీష్ , (ఎస్సై2) చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా మసీదులో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలో మదీనా మజీద్ మౌలానా (మత గురువు) మొహమ్మద్ అనీష్ రజ్వి, ముస్లిం సోదరులు మహమ్మద్ సాదిక్, సయ్యద్ ఖాసిం, పఠాన్ హుసేన్ ఖాన్, యాకూబ్ పాషా, సోహెల్ బాబా,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 31, మేజర్ సూర్య న్యూస్: ముస్లిం సోదరులకు ఐటీ ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి బషీర్ ఇంటికి తేనేటి విందుకు హాజరయ్యారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనానికి ప్రతీకాని, సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతుత్వాన్ని పెంపొందించే పర్వదినం అని తెలిపారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు 80% సబ్సిడీతో రుణము ఆర్థిక సహాయం అందించేందుకు రాజీవ్ యువ వికాస పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిన దాన్ని అన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. కులగనన సర్వే చేసి బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనాని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం రిజర్వేషన్లు కల్పించామన్నారు. రాజీవ్ యువశక్తి ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ 5వ తేదీ లోపు దరఖాస్తులు తీసుకొని బిసి, ఎస్సీ, ఎస్టి మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అమీర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అజీజ్ ఖాన్, మహమ్మద్ ఇంతియాజ్, ఖాలిక్, మైనార్టీ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి సిఎం రేవంత్ కృషి

## నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

రాయపర్తి,మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య): మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లింలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని అన్నారు.ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సుఖ సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రాలో మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు అన్ని మతాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.అనంతరం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నయీమ్, మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా



నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అప్రోజ్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, వనజారాణి ఎండీ రఫీక్, ఎండి గౌస్ ఖాన్,ఎండీ మహిముద్, ఉల్లెంగుల యాదగిరి,ఎల్లారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో రంజాన్ వేడుకలు



ధర్మసాగర్ మార్చి 31 (మేజర్ న్యూస్); ఆకలి విలువ తెలుసుకొని సమాజంలోని పేదలకు దానం చేసే విధానం నేర్పించేదే రంజాన్ పండగ అని ఇమామ్ తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం ఈద్గా వద్ద జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగ ఈ ఇద్దరు శ్రీధర్ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులంతా ప్రార్థనలు జరిగిన అనంతరం అలైబలై తీసుకొని ఒకరిపై ఒకరు ప్రేమను సహోదర భావాన్ని వెలిబుచుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలైన వారిని ఆదుకోవడానికి తమకున్న దాంట్లో కొంతమేరకైనా దానం చేస్తామని వారు తెలిపారు. గత 30 రోజుల నుండి కఠినమైన ఉపవాసాలు ఆచరించి ఆకలి విలువ తెలుసుకుంటారని ఉపవాసాలనుండి కామ ,క్రోధ మోహ, శోభ మద మ స్త్రాల నుండి విమోచన పొందిన కోసం ఈ ప్రార్థనలు నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ షూకూర్ ,మస్తాన్ బాబా, లాల్ మహమ్మద్ జహంగీర్ ,సాదిక్ యాకూబ భాష సలీం, ఇస్మాయిల్, ఆఫీస్ ,రహీం బాబా కలీం, షరీఫ్, రాజ మహమ్మద్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నెమలిని కాపాడిన యువరైతు పుల్ల కిరణ్

కమలాపూర్ మార్చ్ 31 మేజర్ న్యూస్ సూర్య : జాతీయ పక్షి అయిన నెమలి నిస్సహాయ స్థితిలో ఉండటాన్ని చూసిన పుల్ల కిరణ్ అనే యువ రైతు వెంటనే





స్థానిక సీఐ హరికృష్ణ కు సమాచారం అందించి నెమలి ప్రాణాల్ని కాపాడినవాడు అయ్యాడు. కమలాపూర్ మండలం మర్రిపెల్లి గూడెం గ్రామానికి చెందిన యువ రైతు పుల్ల కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గరకు వెళ్తుండగా ముళ్ళ పొదలలో నిస్సహాయ స్థితిలో పడి ఉన్న నెమలిని చూసి వెంటనే సీఐ హరికృష్ణ కి ఫోన్ ద్వారా సమాచారం అందించి కమలాపూర్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. సీఐ హరికృష్ణ వెంటనే రేంజ్ బీట్ ఆఫీసర్ అశోక్ కు సమాచారం అందించి సురక్షితంగా అప్పగించారు. జాతీయ పక్షి నెమలిని కాపాడిన పుల్ల కిరణ్ నీ రేంజ్ బీట్ ఆఫీసర్ అశోక్ మర్రిపెల్లి గూడెం గ్రామ ప్రజలు అభినందించారు.

## నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే...

# ఈనెల 4న పరకాల లో జాబ్ మేళా నిర్వహిస్తున్నాం

### యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, మార్చి 31, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. సోమవారం సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే రేవూరి పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు







### బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మార్చి 31, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సోమవారం పరామర్శించారు. ధన్వాడ మాజీ ఎంపీటీసీ బోడ మమత తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని, భీముని సత్తక్క , అడ్డూరి రాజేశ్వరి, కోరుకొప్పుల సమ్మక్క మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరు మహేష్, భూపెల్లి రాజు, బోడ నరేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీకాంత్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

రాయపర్తి, మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య):మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ నూరు ఆధ్వర్యంలో మసీద్ గడ్డ లో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల చేసి నెలవంక దర్శనంతో రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్నారు అన్నారు .రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.తెలంగాణ భూమి మత





సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు.ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులను కోరారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఒకరికొకరు ఆలింగణం చేసుకొని ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెతాకుల రంగా రెడ్డి,ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎలమంచి శ్రీనివాసరెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ అశ్రఫ్ పాషా,గారే నర్సయ్య, ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్, ఎండి అన్వర్ పాషా నాజర్ సిరాజ్ చందు రాము యాదవ్,చందు సతీష్ తదితరులు పాల్గొన్నారు.


# ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### రేగొండలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎస్సార్

రేగొండ,మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భూపాలపల్లి నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా సోమవారం రేగొండ మండల కేంద్రంలోని ఆలూరి శారద కి చెందిన ఒకటవ రేషన్ షాపు వద్ద భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో ఈ సంవత్సరం ఉగాది పండుగ చరిత్ర పుటల్లో లిఖించ దగ్గ రోజుగా నిల్వనున్నదన్నారు. దేశంలోనే తొలిసారిగా పేద ప్రజల ఆహార భద్రతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  సారథ్యంలో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని, దారిద్రరేఖ కు దిగువన ఉన్న పేదలతో పాటు మధ్య తరగతి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ కలను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్ర జనాభాలో సుమారు 80% ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం లబ్ది చేకూరుతుందని, రాష్ట్రంలోని పేద ప్రజల ఆహార భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దొడ్డు బియ్యం తినేందుకు ప్రజలు అనాసక్తత కనపరచడంతో పాటు దళారులకు అమ్ముకోవడం వలన పక్కదారి పడుతున్నాయని అన్నారు. వాటిని అరికట్టేందుకు, పేద ప్రజలకు అన్నం పెట్టాలనే సంకల్పంతో వీటన్నింటిని అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకానికి నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే గండ్ర అన్నారు.



అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఈ సందర్భంగా ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పౌర సరఫరాల శాఖ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భరత్ రెడ్డి, రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మేకల బిక్షపతి, బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, గండి తిరుపతి గౌడ్,ఏనుగు రవీందర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, స్థానిక మాజీ ఎంపిటిసి మైస సుమలత బిక్షపతి, పట్టేం శంకర్, మాజీ సర్పంచులు బొజ్జం రవి, క్యాతం సదయ్య, బండారి దేవేందర్, జంగిటి సుధాకర్, రవి,ఉమ్మడి మండల యూత్ అధ్యక్షులు కోయిల క్రాంతి, బొట్ల సుధాకర్, కోలపాక ప్రసంగి, కనకం రమేష్, సిలువేరు సాంబయ్య, మేకల రవికుమార్,ఓబీసీ సెల్ అధ్యక్షులు పానుగోటి వీరబ్రహ్మం, కనకం రమేష్, వావిలాల రమేష్, సామల సురేందర్ రెడ్డి,ఆలయ డైరెక్టర్ కోలపాక సాంబయ్య, రొంటాల సదానందం, గండి వెంకన్న గౌడ్, సామెల్ ,వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత క్రీడల పై యువత మక్కువ చూపాలి

### క్రమశిక్షణతో క్రీడలు నేర్చుకోవాలి

### రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ

గణపురం రూరల్ మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య:గ్రామీణ ప్రాంత క్రీడల పై యువత మక్కువ చూపాలని క్రమశిక్షణతో క్రీడలు నేర్చుకోవాలని రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల అవగాహన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన పాఠశాలలో సబ్ జూనియర్స్ సీనియర్స్ క్రీడాకారులను కలిసి క్రీడలపై మెలకువలను నేర్పించారు.బాల్ బ్యాడ్మింటన్ క్రీడ తోపాటు క్రమశిక్షణ సీనియర్ క్రీడాకారులను గౌరవించడం తదితర అంశాలను క్రీడాకారులకు వివరించారు.  భూపాలపల్లి జిల్లాలో సుమారు 15 గ్రామాల్లో సబ్ జూనియర్స్, జూనియర్స్ సీనియర్స్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడడం చాలా సంతోషంగా ఉందని బాల్ బ్యాడ్మింటన్



క్రీడా తగ్గుతున్న సమయంలో మారుమూల గ్రామాల్లో ఇంత మంది క్రీడాకారులు ప్రతిరోజు బాల్ బ్యాడ్మింటన్ ఆడడం చాలా సంతోషించదగిన విషయమని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి సాంబయ్య రవి లను  ప్రోత్సాహకులను అభినందించారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అయోధ్య శ్రీనివాస్ రెడ్డి ఈశ్వర్ కుమార్ టి రవి పి రవి పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సహించాలని సూచించారు. గణపురం నుండి చందర్, మామిడి శెట్టి రవీందర్ శివశంకర్ అంజద్ టీచర్ సతీష్ మల్లేష్ సదయ్య రాజయ్య వెంకన్న స్వామిలు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని సీనియర్ క్రీడాకారులైన సతీష్ అనిల్ మోహన్ ను సన్మానించారు. క్రీడాకారులందరూ రాష్ట్ర కార్యదర్శి వివి రమణ ను కార్యక్రమం అనంతరం ఘనంగా సన్మానించారు.



# శ్రీరామదూత సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేత



రాయపర్తి, మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వేల్పుగొండ నాగయ్య మహమ్మద్ రైమునిస కుటుంబాలకు సోమవారం  గ్రామంలోని శ్రీరామదూత సేవ సమితి ఆధ్వర్యంలో బియ్యం,నిత్యావసర వస్తువులను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామదూత సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ మా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెల నిరుపేద కుటుంబాలకు చెందిన రెండు కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేస్తామని తెలిపారు ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వస్తే రానున్న రోజులలో ఈ సేవా సమితిని మరింత పటిష్టపరిచి దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు గిరుక సురేష్, భువనగిరి ఎల్లయ్య పెంతల రాజు,రాంపల్లి రాజాలు, గుమ్మడి రాజు శ్రీను కత్తి సోమయ్య మండల శ్రీధర్  డాక్టర్ శ్రీను అన్వర్ గుండ్లపల్లి భాస్కర్,గుండ్లపల్లి కుమార్,మహమ్మద్ రఫీ,రాపాక ప్రశాంత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గాయకుడు, కవి కందుకూరి బ్రహ్మాచారికి ఉగాది పురస్కారం



గణపురం రూరల్ మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య: ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గణపురం మండలం రంగారావు పల్లి గ్రామానికి చెందిన గాయకుడు,కవి కందుకూరి బ్రహ్మాచారికి ఉగాది పురస్కారం అందుకున్నారు. సినీ నటుడు యూట్యూబ్ స్టార్ సదన్న చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వంభరా యూట్యూబ్ ఛానల్ ఈ నివేదికపైనే ప్రారంభించారు. తను కొత్తగా ఏర్పాటు చేసిన యూట్యూబ్ ఛానల్ ను ఆదరించాలని బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన టేస్కాబ్ చెర్మన్



ఐనవోలు (సూర్య న్యూస్ మార్చ్ 31): రంజాన్ పర్వది నాన్నీ పురస్కరిం చుకొని మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఐనవోలు మండల మైనారిటీ సోదరులకు రవీందర్ రావు శా లువాతో సత్కరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు



ఇనుగుర్తి, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైనా ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఇనుగుర్తి ఊరు చివరన గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి, నివాళులర్పించి,దుఆలను చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రేపు ఎస్ ఆర్ కె స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు

### హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



భీమదేవరపల్లి, మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కె పాఠశాలలో 15 వ, వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహిస్తున్నట్లు పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ముల్కనూర్ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథులుగా ట్రస్మా రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, ఏకెవిఆర్ జూనియర్ డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గౌరవ అతిథులుగా మండల విద్యాధికారి మారేపల్లి సునీతారాణి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ప్రత్యేక ఆహ్వానితులుగా సీనియర్ అకాడమిక్ అడ్వైజర్ లీడ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ అడెపు నిఖిల్, మోటివేషనల్ స్పీకర్ గాజుల సునీల్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పిల్లల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికారం మరియు హక్కుల జేపీసీ ఆవిర్భావం



ఆత్మకూరు, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య):లి బీసీ ఎస్సీ ఎస్టీ ల హక్కులు మరియు రాజ్యాధికార జేఏసీ ఆవిర్భావ సభకి తరలిన మండల నాయకులు.లి ఈరోజు హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో బీసీ ఎస్సీ ఎస్టీల రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన చేసే ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం నుండి ముఖ్య కార్యవర్గ నాయకులు బయలుదేరుతున్నారు . ఈ సందర్భంగా డీఎస్పీ రాష్ట్ర నాయకులు చుక్క రత్నాకర్ మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90 శాతం మంది బడుగు బలహీన వర్గాలు అయినటువంటి బీసీ ఎస్సీ ఎస్టీలంతా కలిసి తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఒక నూతన వేదికని ముఖ్య కార్యవర్గంగా అన్ని సామాజిక వర్గాలలో కఉన్న మేధావులతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక బీసీ ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో దోపిడికి గురై అగ్రకుల రెడ్డి రావు పటేల్స్ పట్వారి భూస్వామ్య వ్యవస్థ కింద రెండువేల సంవత్సరాల నుండి బానిసలుగా బ్రతుకుతూ అధికారానికి దూరంగా గెంటి వేయబడ్డారు అలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో 90% అత్యధికంగా బీసీ ఎస్సీ ఎస్టీ లు ఉన్నటువంటి ఈ అణగారిన వర్గాలకు అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడానికి ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ ఆవిర్భవించబోతుంది. ఈ రాష్ట్రం లో పూలే,అంబేడ్కర్,కాన్షీ రాం దారిలో ప్రజలందరినీ బలంగా నిర్మించి రాజ్యాధికారం కోసం యుద్ధం చేయడానికి బానిసల భూకంపం రాబోతుంది. ఈ సభకి ముఖ్య అతిథిగా ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ హాజరు అవుతున్నారు. ఈ వేదికను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అందరూ బలపరుచాలి యుద్ధం చేయడానికి ముందుకు రావాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కన్వీనర్ మైదం రవి,మండల నాయకులు క్రాంతి రాజ్, తిరుపతి, రాజు,దిలీప్,ప్రవీణ్,కానీ,సూర్యం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ఐక్యంగాప్రార్థనలుచేసినముస్లిం సోదరులు.....**



నెల్లికుదురుమార్చి 31మేజర్ న్యూస్(సూర్య ముస్లిం సోదరులు ఐక్యంగాప్రార్థనలు చేశారని ముస్లిం మత పెద్ద అన్నారు.సోమవారం మండలంలోని మునిగలవీడు,ఆలేరుగ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్దముస్లిం సోదరులతోకలసి ఎస్ఐ రమేష్ బాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరంఎస్సై రమేష్ బాబు తో కలిసి మత పెద్ద జహూర్ పాష,అస్గర్ అలీ మాట్లాడుతూముస్లింలకు అతి పవిత్రమైన పండుగ రంజాన్ అనిఅన్నారు. రంజాన్అంటే నిస్వార్థతకు, ఆధ్యాత్మికతకు,నియమ నిష్టలకుప్రాతినిధ్యం వహించేపవిత్ర సమయము అనిఅన్నారు.ఈమాసం ముస్లింసోదరులలోసహనాన్నిపెంపొం దిస్తుందని, భౌతికఅభివృద్ధికన్నా మానవత్వం ప్రధానమని ఈపండుగగుర్తుచేస్తుందని అన్నారు.ముస్లిం సోదరులందరికీరమేష్ బాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఇమ్రాన్,అఫ్సర్ పాష,సుభాన్,బషీర్,అనిఫ్ పురష్,చాఫర్ పురష్,మునిగలవీడు మత పెద్దలు సదరు ఎస్కే రఫీ,అఫ్జల్, యాకూబ్ పాష,ఎస్.కె అలీపాష, దస్తగిరి,రహమత్, ఆలేరు మత పెద్దలు ఎండి షరీఫ్,ఎస్ కే సాజిద్, ఎండి షబ్బీర్,ఎండి గౌస్,యాకుబ్ జానీ,అమీర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ అమలు కోసం ఏప్రిల్ 2న ఢిల్లీలో ధర్నా..



### ఓబీసీ టీపీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్...

కేసముద్రం,మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): బీసీల రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యం లో ఏప్రిల్ 2వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చెప్పడుతున్న ధర్నాకు తెలంగాణ రాష్ట్రం నుండి భారీ ఎత్తున బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఓబీసీ విభాగం టీపీసీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ.. ధర్నా కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ హాజరుకానున్నారని,బీసీ వర్గాలు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మేకల వీరన్న యాదవ్ కోరారు.

## షేక్ ముజ్జు ఇంటిలోని రంజాన్ వేడుకలకు హాజరైన మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి..



కేసముద్రం, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): రంజాన్ పర్వదినం పురస్కరించుకొని కేసముద్రం పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ ముజ్జు ఇంటిలో నిర్వహించిన రంజాన్ పండుగ వేడుకలకు, ఆయన ఆహ్వానం మేరకు కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి హాజరై ముజ్జు కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి షీర్ కుర్మాను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ ఏ రెహమానియా కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ హాశం, ప్రస్తుత అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్ , అలీం, సఫ్దర్ అలీ,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

### - బంజారుల గోర్ గోలి భాషకు గుర్తింపుపై హర్షం....

### - సీఎం,డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం



మరిపెడ,మార్చి 31,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని,ఈ నేపథ్యంలోనే బంజారుల గోల్ గోలి లంబాడి,బంజారా భాష రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఇటీవల రాష్ట్ర శాసనసభలో చర్చించి ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయటం హర్షనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గోర్ గోలి భాషను గుర్తించిన సందర్భంగా సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రామచంద్రు నాయక్ మాట్లాడుతూ..గోరు బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చుడం తెలంగాణ అసెంబ్లీలో చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు.భాష హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమని కొనియాడారు.రాష్ట్రంలో 40 లక్షలు,దేశంలో 15 కోట్ల మంది బంజారాలు సంతోషంగా ఉన్నారని, సీఎంకు బంజారా సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మానుకోట మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ నాయక్,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,గండి వీరభద్రం,అలువాల ఉపేందర్,కొండం దశరథ, బొడ్డు వెంకన్న,కారంపుడి ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మినారాయణ, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు జర్పుల విజయ్,రవికాంత్,మరిపెడ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు జాటోతు సురేష్,బల్లెం రవి, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్





### అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,

పెద్దవంగర, మార్చి 31, (సూర్య న్యూస్)మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండగ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ముద్దసాని సురేష్ ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం ప్రేమ, శాంతి, సామరస్యంతో కూడిన ఈ రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని అన్నారు.

**వడ్డేకొత్తపల్లిలో రంజాన్ వేడుకలు,,,**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన మైనార్టీ సెల్ అధ్యక్షుడు దూదేకుల సైదులు ఆధ్వర్యంలో స్థానిక మసీదు నందు పవిత్ర ప్రార్థనలు చేసిన అనంతరం గ్రామ ప్రజలందరికీ సేమియాలను పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జానీ, అజీమ్, శంషుద్దీన్ జానీ పాషా, సలీం, హలీం, రహీం, రంజాన్, యాకూబ్, హుస్సేన్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్



ఆత్మకూరు. మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైనా ఈద్-ఉల్-ఫితర్ ( రంజాన్ )సందర్భంగా ఆత్మకూరు మండలం హౌజుబుజుర్గు గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువు మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర నియమాలు పాటిస్తూ ఉపవాస దీక్షలు జరుపుకున్నాం. రంజాన్ మాసం ముస్లింలకు శిక్షణ మాసంగా పిలవబడుతుంది . రంజాన్ మాసంలో ఎలాగైతే క్రమశిక్షణతో జీవనం సాగిస్తారో రంజాన్ అనంతరం కూడా దేవుని ఆరాధనతో పాటు దయా, కరుణ, సహృదయం జాలి ఇతరులపై చూపిస్తూ క్రమశిక్షణతో జీవించాలని ఉద్భోదించారు. రంజాన్ పండగ విశిష్టతను గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ ఆర్ సంతోష్ కుమార్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పరస్పరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, దుఆ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్ బోర్డ్ బిల్లుని తెలంగాణ ముస్లిం సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలిపారు. వలి అద్వర్యంలో వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు నిరసన తెలిపారు.అలాగే ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మల్కపేట, అక్కంపేట గుడెప్పహడ్, పెంచికల్ పేట ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల వెంకన్న అందరి నోట్లో నాలుక లా ఉండి, ఎంతో మంది పేద ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండే కమ్యూనిస్టు నాయకుడు వృత్తి రీత్యా భవన కార్మికుడిగా ఎన్నో వందల ఇండ్ల నిర్మాణం చేశాడు. అలాంటి వ్యక్తి ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడంతో వెంకన్న ఆత్మీయులు దశ దిన కర్మ రోజున హాజరై వెంకన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయంగా 25,500/-రూపాయల నగదు మరియు 50కేజీల బియ్యం అందజేశారు. ఆర్థికంగా సహకరించిన వారిలో పింగిలి శ్రీను,కొణతం నరేందర్,కొణతం ప్రభాకర్,జడల సోమయ్య,సుంకరి రజిన్ బ్రదర్స్,బండి ప్రవీణ్,జడల సాయిలు,శ్రీరామ్ చందర్,వెంకయ్యగారి మధు,నరెడ్ల పద్మ,కాంచనపల్లి వెంకన్న,పింగిలి వీరన్న,కుల్ల రాజయ్య,కావటి రవీందర్,మామిడాల వీరన్న,కొణతం శైలజ,మామిడి అశోక్,కోవెల యోగి,పెండెం వెంకన్న,కంధాల రంగయ్య,ఆవుల వీరన్న,అల్లపు రాములు,అల్లపు సోమయ్య,అల్లపు నారాయణ,వద్దిరాజు నాగన్న,కూటికంటి మధు మరియు వేముల నాగయ్య లు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు



భీమదేవరపల్లి, మార్చి 31(మేజర్ న్యూస్ సూర్య):పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భీమదేవరపల్లి మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం ముల్కనూర్ లోని ఈద్గా, కొత్తపల్లిలోని ఖబురస్థాన్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. అల్లా దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా ల వద్ద ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో నవాబ్ పాషా, సయ్యద్ బాబా, చాంద్ పాషా, మహమ్మద్ రషీద్, యాకూబ్ పాషా, ఖాజా మియా, నిజాముద్దీన్, రహీం, నవాజ్, సాజీద్, సోహెల్, షరీఫ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మతాలు వేరైనా మనుషులంతా ఒకటే





**- సోదరభావంతో అందరు కలిసి ఉండాలి**
**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్**
**- ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలతో ఎమ్మెల్యే అలయ్ బలయ్**

మరిపెడ,మార్చి 31,మేజర్ న్యూస్(సూర్య):మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనని,సమాజంలో ఒకరికొకరు చేయూతనందించుకుంటు ముందుకు సాగితేనే దేశ భవిష్యత్ బాగుంటుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినం సందర్భంగా మరిపెడ ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారి అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. అంతే కాకుండా తన గెలుపులో భాగస్వాములైన ముస్లిం సోదరులకు తన చేతనైనంత సాయం అందిస్తానని,అందులో భాగంగానే మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నూతన మసీదు కోసం 130 గజాల స్థలం హౌసింగ్ డిపార్ట్మెంట్తో మాట్లాడి కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా మరో 50 గజాల కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. మరిపెడ మండలంలోని ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు వచ్చే రంజాన్ లోపు మున్సిపల్ కేంద్రంలో షాది ఖానా,లేదా ఖబ్రస్తాన్ ప్రహరీ ఏదో ఒక నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని గ్లోబల్ పాఠశాలలో మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ దావత్ కార్యక్రమానికి హాజరై సేమియా,విందు ఆరగించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద మౌలానా బదీ ఉజ్జమా, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,మూడు మండలాల ఇంఛార్జి కాలం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,గండి వీరభద్రం, అలువాల ఉపేందర్,కొండం దశరథ,బొడ్డు వెంకన్న, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మినారాయణ, జర్పుల విజయ్,మైనార్టీ నాయకులు అజీజ్,సర్వర్, యాకుబ్ పాష, యువనాయకులు కుడితి నర్సింహారెడ్డి,రవికాంత్, జాటోతు సురేష్,బల్లెం రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



### నూతన దుస్తులు, తీపి వంటకాలతో వేడుకలు





కొత్తగూడ మార్చి 31 (మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగానిర్వహించుకున్నారు. సోమవారం ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థన సందర్భంగ కొత్తగూడ మజీద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ సమక్షంలో అంగరంగ వైభవంగా ఈద్ గాలను హంగు అర్బటాలతో ఏర్పాటు చేశారు. గత నెల రోజుల పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం నాటితో ముగియడంతో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు వేకువ జామున తల స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద అంతా కలిసి ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజు కై కొత్తగూడ ఈద్ గా చేరుకున్నారు.. మౌలానా ముదస్సిర్ ఖురాన్ పటించి ప్రత్యేక నమాజ్ ఈదుల్ ఫితర్ నమాజ్ పాటించారు. చిన్న, పెద్ద అంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలై బలై చేసుకున్నారు. అక్కడి నుండి నేరుగా ముస్లిం సోదరులంతా ఖబ్రస్తాన్ చేరుకొని సమాధుల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం తమ తమ ఇళ్లను చేరుకొని తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకొని కుటుంబ సభ్యులకు, బందువులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇరుగు పొరుగు వారికి తీపి పదార్థాలు పంపించి ఇళ్లల్లో వండిన రకరకాల వంటకాలు కుటుంబ సమేతంగా ఆరగించారు. ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యాకుబ్ పాషాలు,సర్వర్,పాషా, దస్తగిరి,అన్వర్,హైమద్,టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు సల్మాన్ పాషా,ఖాజా,సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం





తరిగొప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ సూర్య చిలుపూరు మండలం శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన కొయ్యడ నరేష్ ఇటీవల ప్రమాదవశాత్తు తాడిచెట్టు నుండి కిందపడి అకాల మరణం చెందగా తరిగొప్పుల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2025- 26 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన విద్యార్థులందరూ తమ సహచర మిత్రుడు చనిపోవడంతో తమ వంతు సహాయంగా మిత్రులు కుటుంబానికి ఉడతా భక్తిగా 75 వేల రూపాయలు సుకన్య యోజన కింద పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి పాసుబుక్కును వారి కుటుంబ సభ్యులకు అందించారు ఇట్టి బృహత్తర కార్యక్రమానికి సహకారం అందించిన మిత్ర బృందానికి కుటుంబ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సాంబరాజు నాగార్జున శ్రీకాంత్ సురేష్ రవి కృష్ణ సతీష్ అనుష భవాని పదవ తరగతి మిత్ర బృందం పాల్గొన్నారు.

సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. అల్లా దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా ల వద్ద ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో నవాబ్ పాషా, సయ్యద్ బాబా, చాంద్ పాషా, మహమ్మద్ రషీద్, యాకూబ్ పాషా, ఖాజా మియా, నిజాముద్దీన్, రహీం, నవాజ్, సాజీద్, సోహెల్, షరీఫ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ప్రారంభం



దేవరుప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలో నరేష్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అత్యవసర మెడిసిన్లు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు, నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంచేందుకు ఈ స్టోర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను అందించడం తమ ప్రధాన లక్ష్యమని షాప్ యజమాని నరేష్ అన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు ఈ కొత్త స్టోర్‌ను ఉత్సాహంగా స్వాగతిస్తూ, అభినందనలు తెలిపారు. హెూమ్ డెలివరీ సౌకర్యం ఉంటుంది అని తెలిపారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**

**- ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన పద్మశాలి జిల్లా నూతన కమిటి**



మరిపెడ,మార్చి 31,మేజర్ న్యూస్(సూర్య):పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, చేనేత కార్మికుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.సోమవారం మరిపెడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన పద్మశాలి జిల్లా నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.రాష్ట్ర సాధనలో పద్మశాలి పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకమని తెలంగాణా తొలి,మలి తెలంగాణా పోరాటానికి ఆయన మార్గదర్శకంగా నిలిచారన్నారు.రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పద్మశాలీల ఉన్నతి కోసం పాటుపడుతోందని,అందులో భాగంగానే డ్వాక్రా మహిళలకు చీరెల తయారీ కోసం సుమారు రూ.600 కోట్ల ఆర్డర్ సిరిసిల్ల నేతన్నలకు ఇవ్వటం జరిగిందన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కారంపూడి ఉపేందర్,జిల్లా కోశాధికారి బొమ్మ వెంకన్న,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ములక కృష్ణమూర్తి,కార్యవర్గ సభ్యులు మామిడాల వెంకన్న,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,మాధ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఆవుల వెంకన్న జీవితం విప్లవోద్యమానికి అంకితం




ఇనుగుర్తి, మార్చి 31, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి, కామ్రేడ్ ఆవుల వెంకన్న సంతాప సభ సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సంతాప సభలో సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ ఆవుల వెంకన్న తన చిన్నతనం నుండే బిల్డింగ్ రంగంలో పనిచేస్తూ ఎర్రజెండా నీడలో పెరిగి ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన వారి హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిన పోరాట యోధుడు కామ్రేడ్ ఆవుల వెంకన్న అని కొనియాడారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆవుల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, మహబూబాబాద్ జిల్లా సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న,జిల్లా కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు,మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,మండల కమిటీ సభ్యులు బొబ్బల యాకూబ్ రెడ్డి, చాగంటి కిషన్,సోమారపు ఎల్లయ్య,పొన్నాల జ్యోతి,సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు తాడ బోయిన శ్రీశైలం జల్లే జయరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత కామ్రేడ్ రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి ఎన్కౌంటర్



**రజాకార్లకు సైతం వణుకు పుట్టించిన పోరాటాల గడ్డ కడవెండి**

**ఆ త్యాగాల గడ్డ ముద్దు బిడ్డే ఈ కామ్రేడ్ రేణుక**

దేవరుప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత కామ్రేడ్ గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి సోమవారం ఉదయం చత్తీస్గడ్ లోని దంతేవాడ - బీజాపూర్ జిల్లాల సరిహద్దు అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మరణించారు. వారి కుటుంబ సభ్యులు గత కొన్ని సంత్సరాలు గా హైదరాబాదులోని నివాసం ఉంటున్నారు. ఎల్.ఎల్.బి చదివిన ఆమె తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ అటు మహిళా సంఘంలో పనిచేస్తూ అప్పటి, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెల్లినట్లు తదనంతరం ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుంది. ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరినిగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులుగా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ మీట్ ఇంచార్జ్ కామ్రేడ్ రేణుక వ్యవహరిస్తున్నారు. 35 ఏళ్ల క్రితం పార్టీలో వెల్లిన రేణుక తండ్రి సోమయ్య (సార్) ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందారు. తనకు ఇద్దరు సోదరులు ఒక సోదరుడు గుమ్మడివెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ పూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బిబిసి (తెలుగు)లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పని చేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసింది. కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన పోరాట పటిమగల గల వీరుల త్యాగాల గడ్డ విప్లవాల ఖిల్లా గా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి చతిస్గడ్ వెళ్తున్నట్టు తెలిసింది. వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది వీరి మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.

## మావోయిస్టు అగ్ర నేతలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి
## కడవెండి బిడ్డ కామ్రేడ్ రేణుక అలియాస్ చైతు ఎన్కౌంటర్ బాధాకరం
## ఖనిజ సంపద ఉన్న అడవి ప్రాంతాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో బిజెపి సర్కార్
## ఓయూ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వి రెడ్డి



దేవరుప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య):సోమవారం ఉదయం బస్తర్లో జరిగిన ఎన్కౌంటర్లో కడవెండి గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ చైతు మృతి చెందడం బాధాకరమణి ఓయూ జేఏసీ నేత ఇప్ప పృథ్వీ రెడ్డి అన్నారు. కామ్రేడ్ రేణుక 35 సంవత్సరాల క్రితం సమసమాజ స్థాపన కోసం పీపుల్స్ వార్ పార్టీలో చేరి క్రమంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ గా ఎదిగింది. మధ్య భారతదేశంలో విస్తారంగా ఉన్న అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేటు కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే బీజేపీ సర్కారు ఆపరేషన్ కగార్ ను కొనసాగిస్తూ లక్షలాది పారామిలిటరీ బలగాలను దండకారణ్యంలో దింపి విచ్చలవిడిగా భూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ఈ మారణకాండకు పాల్పడుతోందని, అమాయకపు ఆదివాసీలను కూడా మావోయిస్టుల పేరుతో ఎన్కౌంటర్ లకు పాల్పడుతూ దండకారణ్యం నుండి ఆదివాసీలను పూర్తిగా ఖాళీ చేయించడమో లేక చంపివేయడమో చేసి ఆ ప్రాంతాన్ని కార్పొరేటు కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే మోదీ సర్కారు ప్రణాళికాబద్ధంగా ఇదంతా చేస్తుందని మండిపడ్డారు. 2024 లో 300 మందిని ఎన్కౌంటర్ల పేరు మీద చంపిన బీజేపీ సర్కారు 2025లో ఇప్పటికే దాదాపు 200 మందిని చంపివేయడం అమానవీయమని అన్నారు. భారతదేశం తన పిల్లలను తానె చంపుకుంటున్న ఈ సందర్భంలో మేధావులు, బుద్ధిజీవులు, ప్రజాస్వామిక ప్రేమికులు గళమెత్తాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మావోయిస్టు పార్టీని చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, పారామిలిటరీ బలగాలను దండకారణ్యంలో నుండి వెంటనే ఉపసంహరించి చర్చలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలి ఆయన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నివాళులు.. పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత
## పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ళపెల్లి సత్తయ్య మరణించగా సోమవారం వారి ఇంటికి వెళ్ళి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి నాయకులు కట్ట పరశురాములు కొత్త మల్లారెడ్డి కొత్త దయాకర్ రెడ్డి మునిగొండ యాదయ్య కాడబోయిన రాజు ఎడమ కొండల్ రెడ్డి సుదగాని సత్తయ్య వడ్లకొండ ప్రశాంత్ నల్ల భాస్కర్ మెట్టు ఇన్నన్ రెడ్డి బత్తిని నరసింహ నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్ యూత్ నాయకులు సుడిగెల నరేష్ కారుపోతుల నరేష్ కారుపోతుల యాకస్వామి కారుపోతుల నరేష్ ఫత్తేపురపు శేఖర్ చింత ఉపేందర్ అస్నాల నరేష్ తదితరులు ఉన్నారు.

# గూడూరులో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు







## ప్రార్థన అనంతరం వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

గూడూరు మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య) సోమవారం రోజున రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ముస్లింలందరూ మండల కేంద్రంలోని ఈద్గా ప్రార్థన ప్రాంతానికి చేరుకొని ఈద్-ఉల్-ఫితర్ వేడుకను భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా మత గురువు రంజాన్ విశిష్టత గూర్చి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలందరూ ఒక నెల భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఆచరించి అల్లా సూచించిన మార్గాన అందరు నడవాలని రంజాన్ మాసంలో ముఖ్యంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు తమ వార్షిక ఆదాయంలో కొంత ధనాన్ని నిరుపేదలకు సదా8 దానం చేయడంతోనే అల్లా ఎక్కువ ప్రసన్నం చెందుతాడని ఆయన అన్నారు,ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరికొకరు కలుసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం ముస్లిం సోదరులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి వక్స్ బోర్డ్ సవరణ బిల్లు పై ముస్లిం సోదరులు అంతా శాంతియుత నిరసన వ్యక్తం చేశారు అనంతరం మండల ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అడుగడుగునా ముస్లింలను అనగ తొక్కడనికి వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉందన్నారు భారతదేశంలో అనేక సమస్యలు ఉన్న ప్రధానంగా నిరుద్యోగ సమస్య దేశాన్ని అతలాకుతలం చేస్తుంటే వాటన్నింటినీ పట్టించుకోకుండా కేవలం ముస్లింలను అనగదొక్కడమే ప్రధాన లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఇది సరైనది కాదని వక్స్ బోర్డ్ కు సంబంధించిన అన్ని రకములైన హక్కులు ముస్లింలకు మాత్రమే చెందుతాయని ఎన్నో సంవత్సరాలుగా వక్స్ బోర్డులో ఉన్నటువంటి భూములను బిజెపి ప్రభుత్వం లాగేసుకోవడానికి ప్రయత్నం చేస్తుందని దాంట్లో భాగంగానే సవరణ బిల్లులో ముస్లింలకు సంబంధించిన వారిని కాకుండా వేరే కులాలకు సంబంధించిన వ్యక్తులకు భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు ఖాసీం,ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి అంజు గౌరవాధ్యక్షులు సలీం సెట్, ఇంతియాజ్, బాబా, ఎస్డి రహమాన్, ఖదీర్, కరీం, మండల ముస్లిం సోదరులు పాల్గొన్నారు. తేనేటి విందులో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ మండల కేంద్రంలోని ముస్లిం కమిటీ మండల కార్యదర్శి అంజు ఇంటి వద్ద రంజాన్ సందర్భంగా ఇచ్చినట్టేనేటివి ఇందులో పాల్గొని పండుగ శుభాకాంక్షలు వారికి తెలియజేశారు.

# డాక్టరేట్ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు



గూడూరు మార్చి 31 మేజర్ న్యూస్ (సూర్య ): భారత దేశ రాజధాని ఢిల్లీలోని హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ మరియు మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన వారిని గుర్తించి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ వాంకుడోత్ గోపీనాథ్ నాయక్ కు సామాజిక సేవ విద్యారంగంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ తెలంగాణ బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా సురేష్ నాయక్ లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషను ఏర్పాటు చేసుకొని తన బాధ్యతగా తన వంతు సామాజిక సేవ చేస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ గారి సేవలను గుర్తించి హర్యాన రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారు డాక్టర్ ను ప్రదానం చేయడం అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకోవడం శుభ పరిణామం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల నాయకులు బోడ గోపి నాయక్ తేజావత్ భాస్కర్ నాయక్ వాంకుడోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.